జడ్పీ పీఠంపై ఇద్దరు వైద్యులు



జిల్లాలో 1959 నుంచి ఇప్పటి వరకు ఇద్దరు వైద్యులు జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 1983-85 మధ్యలో డా. సి. బాలచెన్నయ్య, 1995 నుంచి 1998 వరకు డా. ఎం. నాగభూషణమ్మ కాంగ్రెస్, తెదేపా తరపున ఎంపికై పాలన సాగించారు.

– న్యూస్‌టుడే, సంగం

పూర్వవైభవానికి తెదేపా యత్నం

గెలిస్తే పాతికేళ్ల తరువాత పీఠం

సంగం, న్యూస్‌టుడే

జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవిని పాతికేళ్ల తరువాత తమ పార్టీ ఖాతాలో వేసుకోవాలని తెలుగుదేశం పార్టీ క్యాడర్ పట్టుదలతో కృషి చేస్తోంది. గెలిస్తే పూర్వవైభవం వస్తోంది.

వరుసగా పదిహేనేళ్లు: 1983లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టింది. అప్పట్లో జిల్లా పరిషత్తు అధ్యక్షుడిగా 1983 నుంచి 85 వరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన డా. సి. బాలచెన్నయ్య ఉండేవారు. అనూహ్య పరిణామాలతో ఆయన వైదొలగడంతో గూడూరు సమితి అధ్యక్షుడిగా ఉన్న ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి ఇన్‌ఛార్జ్ అధ్యక్షుడిగా తొలిసారిగా తెదేపా తరపున ఎన్నికయ్యారు. 1985 నుంచి 1986 వరకు పనిచేశారు. అనంతరం 1987 నుంచి 1992 వరకు తొలిసారిగా జిల్లా మొత్తం 46 మండలాల నుంచి ప్రత్యక్ష ఎన్నిక పద్ధతిలో డేగా నారసింహారెడ్డి తెదేపా తరపున ఎంపికయ్యారు. ఆతరువాత డా. ఎం. నాగభూషణమ్మ జడ్పీటీసీల విధానంలో 1995లో అధ్యక్షురాలి పీఠమెక్కారు. ఆమె అవిశ్వాసానికి గురవడంతో మల్లెమాల వెంకటరాఘవరెడ్డి ఇన్‌ఛార్జ్ అధ్యక్షుడిగా, అనంతరం ఎన్. కౌసల్య అధ్యక్షురాలిగా 2000 వరకు బాధ్యతలు నిర్వహించారు.

కాంగ్రెస్, వైకాపా సారథ్యంలో..: 2001 నుంచి 2026 వరకు పి. చెంచలబాబుయాదవ్, కె. గోవర్ధన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆనం అరుణమ్మ వరుసగా కాంగ్రెస్, వైకాపా నుంచి అధ్యక్షులుగా కొనసాగారు. 46 జడ్పీటీసి స్థానాల ద్వారా పరోక్ష ఎన్నిక ద్వారా వారు ఎంపికయ్యారు. వారిలో బి. రాఘవేంద్రరెడ్డి టాస్ ద్వారా అధ్యక్ష పీఠం దక్కించుకున్నారు. 2021లో జరిగిన ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం ఏకంగా 12 జడ్పీటీసీ స్థానాలను ఏకగ్రీవం చేసుకుని, అధ్యక్ష పీఠం తమ వశం చేసుకుంది.

35 మండలాలతో-

జిల్లా విభజన జరిగిన తరువాత 35 మండలాల నుంచి జడ్పీటీసీ సభ్యుల ద్వారా జిల్లా పరిషత్తు అధ్యక్ష స్థానానికి ప్రస్తుతం ఎన్నిక జరగనుంది. ఇప్పటికే అయిదు స్థానాలను తెదేపా ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. మిగిలిన 30 మండలాల్లో అత్యధిక స్థానాలను సాధించి అధ్యక్ష పీఠాన్ని దక్కించుకోవాలనే దిశగా అడుగులు వేస్తోంది.

వాహనాలకు అనుమతి తప్పనిసరి

నెల్లూరు(జడ్పీ),సంగం: జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వాహనాలు, మైకులు సభలు, సమావేశాల నిర్వహణకు స్థానిక తహసీల్దార్ వద్ద అనుమతి తీసుకోవాలని సీఈవో, డిప్యూటీ సీఈవో మధుసూదన్, బ్రహ్మయ్య అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో ఏ మండలానికి చెందిన వారు ఆ మండలంలో తీసుకోవాలన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేటి (నవంబరు 1, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
80081 24449
91547 72006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● రిజిస్ట్రేషన్ చేయ దలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

వేదిక: ఈనాడు కార్యాలయం, కె.వి.ఆర్.టవర్స్, నర్తకి ప్లాజా ఎదురుగా, వి.కె.స్ట్రీట్, నెల్లూరు - 524001.

వైకాపా ఎంపీపీ అభ్యర్థి భర్తకు నోటీసులు

పొదలకూరు: మండలంలోని తాటిపర్తి సమీపంలోని వరదాపురం రుస్తుం మైకా మైన్ మైనింగ్ అక్రమ తవ్వకాల కేసులో ఏ2గా ఉన్న వైకాపా నేత వాకాటి శ్రీనివాసులురెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పొదలకూరులోని అతని ఇంటికి వెళ్లిన పోలీసులు శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఎదుట హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. వైకాపా హయాంలో అనుమతుల్లేకుండా తవ్వకాలు చేపట్టి రూ.కోట్లు కొల్లగొట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2025లో 11 మందిపై తవ్వకాలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇందులో ఏ1 నుంచి ఏ3 వరకు ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఏ4గా ఉన్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జైలుకెళ్లి వచ్చారు. ఈ కేసులోనే ఏ2 శ్రీనివాసులురెడ్డికి నోటీసు జారీ చేసినట్లు ఎస్సై శివరాకేష్ తెలిపారు. ఆయన భార్య సంధ్య పొదలకూరు రెండో ఎంపీటీసీ సభ్యురాలుగా వైకాపా తరుపున పోటీ చేస్తున్నారు. ఆమె ఎంపీపీ అభ్యర్థిగా వైకాపా నుంచి బరిలో ఉన్నారు.

సౌకర్యాలు లేక ఎన్నికల సిబ్బంది అవస్థలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థతో పాటు ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామగ్రిని అందించే డీకేడబ్ల్యూ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పీవో, ఏపీవో, ఓపీవో, ఎంవోలుగా మొత్తం 4,351 మందిని నియమించారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్లు, పోలింగ్ సామగ్రిని ముందుగానే సరి చేసుకునేందుకు సిబ్బంది శనివారం ఉదయం ఏడు గంటలకే చేరుకున్నారు. ఒక్కో టేబుల్ వద్ద 12 మందికి కేవలం నాలుగు కుర్చీలే ఏర్పాటు చేశారు. నలుగురు కూర్చుని సరి చూసుకుంటుండగా.. 8 మంది నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. మహిళా ఉద్యోగులు సైతం అవస్థలు పడ్డారు. అధికారులు అల్పాహారం ఏర్పాటు చేయకపోవడంతో ఆకలితో అలమటించారు. భోజనం అందక నగరంలోని 11వ డివిజన్‌లోని ఓ పోలింగ్ కేంద్రం సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేశారు.

కావలి పురపాలక వార్డుల రిజర్వేషన్లు ఖరారు

కావలి, న్యూస్‌టుడే: పురపాలక సంఘం ఎన్నికలకు సంబంధించి వార్డుల రిజర్వేషన్లు వెల్లడయ్యాయి. శనివారం రాత్రి ఈ మేరకు పురపాలక కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ ప్రకటన విడుదల చేశారు. ఎస్టీ మహిళకు 19, 34, ఎస్టీ జనరల్‌కు 29, 44, ఎస్సీ మహిళకు 15, 31, 35, ఎస్సీ జనరల్ వర్గాలకు 14, 20, 27 వార్డుల్ని కేటాయించారు. బీసీలకు 12 వార్డులు రిజర్వ్ చేశారు. బీసీ మహిళకు 1, 11, 17, 27, 33, 42 కేటాయించగా.. బీసీ జనరల్‌గా 3, 4, 5, 18, 22, 43 వార్డులను గుర్తించారు. జనరల్ మహిళకు 2,6,7,9,10, 13, 23, 36, 37, 39, 41వార్డులు కేటాయించారు. జనరల్ కేటగిరీలో 8, 12, 16, 21, 25, 25, 26, 30, 32, 38, 40 వార్డులు ఉన్నాయి.

ప్రభుత్వం నిర్ణయించిన ధరకే బియ్యం విక్రయించాలి

నెల్లూరు(కలెక్టరేట్): ప్రభుత్వం నిర్ణయించిన ధరకు బియ్యం విక్రయించాలని జేసీ మొగిలి వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో జిల్లాలోని రైస్ మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, బిగ్ చైన్ రిటైలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీపీటీ-3291 రకం బియ్యం కిలో రూ. 66, కేఎన్ఎం, హెచ్ఎంటీ, ఆర్ఎన్ఆర్ రూ. 76లు, జైశ్రీరామ్ రూ. 82, ఎంటీయూ సాధారణ రకాలు రూ. 47కు విక్రయించాలని ఆదేశించారు. ప్యాకింగ్ చేసిన బియ్యం సంచులపై ప్రభుత్వం నిర్ణయించిన ధరలను గరిష్ఠ చిల్లర విక్రయ ధరగా ముద్రించాలని సూచించారు. ఒకే రకమైన బియ్యం కేవలం బ్రాండ్ పేరుతో లేదా బ్రాండ్ విలువ ఆధారంగా నిర్ణయించిన ధర కంటే అధిక ధరకు విక్రయించరాదని స్పష్టం చేశారు. సమావేశంలో పలు శాఖలు అధికారులు పాల్గొన్నారు.

చిన్నారి.. అపర జ్ఞాని

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు ఓ చిన్నారి అద్భుత జ్ఞాపక శక్తితో అందరి మన్ననలు పొందుతున్నాడు. పట్టుమని 28 నెలలు నిండకనే.. పది సంవత్సరాల వయసులో చేయాల్సిన పనులు చేస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించాడు. ఆ బుడతడే.. మోక్షజ్ఞ ధ్రువ.

– న్యూస్‌టుడే, నెల్లూరు(రంగనాయకులపేట)

నెల్లూరు నగరం ఆదిత్య నగర్‌లో నివాసం ఉంటున్న ముత్యాల హేమచంద్రబాబు, పద్మప్రియ దంపతుల కుమారుడు.. మోక్షజ్ఞ ధ్రువ. 2024 సంవత్సరం జులై 11న జన్మించాడు. తల్లిదండ్రులు ఐటీ ప్రొఫెషనల్స్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. చిన్నారి రెండు సంవత్సరాల మూడు నెలల వయసులోనే అసాధారణ జ్ఞాపకశక్తి, పరిశీలనా శక్తి, నైపుణ్యాలను ప్రదర్శించి అందరినీ అబ్బుర పరుస్తున్నాడు. 30 జంతువులు, 21 రకాల పండ్లు, ఆరు రకాల కూరగాయలు, ఐదు వాహనాల పేర్లను చెబుతుండడంతో పాటు నాలుగు రకాల పువ్వులను, ఆరు రకాల రంగులను, తొమ్మిది శరీరభాగాలను, ఏడు ఖండాలు గురించి క్షుణ్నంగా వివరిస్తున్నాడు.



సర్టిఫికెట్, జ్ఞాపికలతో మోక్షజ్ఞ ధ్రువ

12 ధ్వని శబ్దాల గుర్తింపు

అంతటితో ఆగకుండా నాలుగు ఫజిల్స్ పూర్తి చేయడం, ఆంగ్ల వర్ణమాలలోని 26 అక్షరాలు.. వాటికి సంబంధించిన పదాలతో సహా గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. అలాగే 12 ధ్వని శబ్దాలు గుర్తించడం, ఎనిమిది జంతువుల శబ్దాలను అనుకరించడంతో తల్లిదండ్రులు వీడియోలు తీసి గత ఏడాది సెప్టెంబరు 23వ తేదీన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపించారు. బుడతడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందినట్లు తెలిపి సర్టిఫికెట్, జ్ఞాపిక అందజేశారు.

రైసుమిల్లుకు తాళం

ధాన్యం దారి మళ్లింపుపై కేసు

జలదంకి, న్యూస్‌టుడే: రైతుల నుంచి సేకరించిన ధాన్యం ద్వారా వచ్చిన సీఎమ్మార్ బియ్యాన్ని పౌర సరఫరాల సంస్థకు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం విజిలెన్స్ తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎస్సై శ్రీనివాసరావు, కలిగిరి సీఎస్‌డీటీ వరూజ్‌తో కలిసి మండలంలోని బ్రాహ్మణక్రాకలో ఎస్.ఎన్.రెడ్డి రైస్ మిల్లులో తనిఖీ చేశారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం నిల్వలు, దస్త్రాలను పరిశీలించారు. 812.665 మెట్రిక్ టన్నుల ధాన్యం, 110.20 టన్నుల నూక అక్రమంగా విక్రయించినట్లు గుర్తించారు. మిల్లును సీజ్ చేసి, అందులో ఉన్న రూ. 34,94510 విలువైన 146.275 టన్నుల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మిల్లు యజమాని సోము నాగేశ్వరరెడ్డిపై 6ఎ కేసుతో పాటు జలదంకి పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీనివాసులు తెలిపారు.



తనిఖీ చేస్తున్న పౌర సరఫరాల సంస్థ డీఎం శ్రీనివాసులు తదితరులు

దుకాణాలపై దాడులు

కోట, న్యూస్‌టుడే: మండలంలోని పలు బియ్యం దుకాణాలను తూ.కో అధికారులు శనివారం తనిఖీలు చేశారు. కోటలోని శివశక్తి రైస్ దుకాణంలో సంచుల్లో ఉన్న బియ్యం తూకాల్లో తేడాను గుర్తించారు. దీంతో వీరిపై కేసులు నమోదు చేసి రూ. 1లక్ష జరిమానా విధించామని అధికారులు తెలిపారు. నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 13,112
(3శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ 1,04,896
వెండి గ్రాము :	రూ. 189.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	132
లేయర్	130
బ్రాయిలర్స్	236
బ్రాయిలర్ స్కిన్‌లెస్	266
లేయర్ మాంసం	221

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL — LIC HOUSING FINANCE LTD — with you, for your dream home

నెల్లూరు ఏరియా ఆఫీస్: డి.నెం.15-284, MSR ఎన్‌క్లేవ్, ఫస్ట్ ఫ్లోర్, బృందావనం, నెల్లూరు-524001. ఫోన్: 0861-2303753, 2349480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారి ... సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 & 9 ప్రకారం ... "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మబడును.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు
711100003518 శ్రీమతి సన్నప చెంచులు నెల్లూరు ఏరియా ఆఫీస్ సంప్రదించవలసిన నెం: 9441272136 9704020357	షెడ్యూలు-ఎ: 06-03-2017 తేదీగల విక్రయ దస్తావేజు నెం. 1119/2017 లోని స్థిరాస్తి, ... నెల్లూరు జిల్లా ... వద్ద ఉన్నది. ... సరిహద్దులు: ...	రూ. 35,60,000/-	రూ. 3,56,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd; Branch Name: LIC HOUSING FINANCE LIMITED COLLECTION A/C VIJAYAWADA. Bank: HDFC Bank; Account No: LHFLVW711100003518; IFSC CODE: HDFC0000109
		బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-		

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు & ఆస్తి డాక్యుమెంట్స్ యొక్క ఫోటోకాపీల తనిఖీ కొరకు తేది & సమయం	23-11-2026 ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	03-12-2026 సా॥ 05.00 గం॥ల లోపు
ఇ-వేలం తేది మరియు సమయం	04-12-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI) చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలు లోబడి మరియు ... వెబ్‌సైట్ https://bankeauctions.com ... సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Pvt Ltd, ... ఫోన్: 9441272136, 9704020357. ... https://online.lichousing.com/eauction/ ...

తేది: 31.10.2026, ప్రదేశము: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL — LIC HOUSING FINANCE LTD — with you, for your dream home

నెల్లూరు ఏరియా ఆఫీస్: డి.నెం.15-284, MSR ఎన్‌క్లేవ్, ఫస్ట్ ఫ్లోర్, బృందావనం, నెల్లూరు-524001. ఫోన్: 0861-2303753, 2349480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారి ... సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ... సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 కింద ... నిబంధన 8 క్రింద భౌతికంగా స్వాధీనం చేసుకొన్నారు.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు
711100004024 & 711100004025 శ్రీమతి భూసాని గురవమ్మ (ఋణగ్రహీత) & శ్రీ వెంకట కొండయ్య భూసాని (సహ-ఋణగ్రహీత) నెల్లూరు ఏరియా ఆఫీస్ సంప్రదించవలసిన నెం: 9441272136 9704020357	షెడ్యూలు-ఎ: ఆంధ్రప్రదేశ్-524002, ... 78/2009/DTCPO/NLR, ప్లాట్ నెం.311, ... 422.92 చ॥గ॥ ...	రూ. 13,80,000/-	రూ. 1,38,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd; Branch Name: LIC HOUSING FINANCE LIMITED COLLECTION A/C VIJAYAWADA. Bank: HDFC Bank; Account No: LHFLVW711100004024; IFSC CODE: HDFC0000109
		బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-		

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankeauctions.in
ఆస్తి తనిఖీ కొరకు & ఆస్తి డాక్యుమెంట్స్ యొక్క ఫోటోకాపీల తనిఖీ కొరకు తేది & సమయం	09-11-2026 ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	18-11-2026 సా॥ 05.00 గం॥ల లోపు
ఇ-వేలం తేది మరియు సమయం	19-11-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI) చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలు లోబడి ... సర్వీస్ ప్రొవైడర్ M/s.4Closure ... https://bankauctions.in ... info@bankauctions.in ... ఫోన్: 9441272136, 9704020357. ... https://online.lichousing.com/eauction/ ...

తేది: 31.10.2026, ప్రదేశము: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తి గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన నెల్లూరు రైల్వేస్టేషన్- విజయ మహల్ గేటు మధ్యలోని లూప్‌లైనులో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. సమాచారం అందుకున్న రైల్వే ఎస్సై హరిచందన సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 50 నుంచి 55 ఏళ్లలోపు వయసు కలిగి ఉండి, బంగారు వర్ణం ఫుల్ హ్యాండ్స్ చొక్కా, అంచు పంచె ధరించి ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నెల్లూరు(కలెక్టరేట్), ముత్తుకూరు, న్యూస్‌టుడే: జిల్లాకు తుపాను హెచ్చరిక ఉన్నందున నవంబరు ఒకటి నుంచి మూడు రోజుల పాటు ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు, తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. అన్నిశాఖల అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ నంబర్లు 0861-2331261, 7995576699కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కృష్ణపట్నంలో 1వ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

ఎన్నికలు బహిష్కరిస్తాం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: అల్లూరు మండలంలోని నార్తుమోపూరు గ్రామాన్ని అల్లూరు నగర పంచాయతీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డికి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా అల్లూరు నగర పంచాయతీలో విలీనం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ గ్రామస్థులు తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం, తెదేపా నాయకత్వం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Earn upto 20 Lacs by helping Students & Unemp; Zero Investment; 100% Genuine; All Agents, HouseWifes & Teachers Welcome, Ph: 8121367676

స్త్రీ/పు వేరువేరుగా పట్టణంలో పీజీ/బ్యాంక్/యూనివర్సిటీ/హెల్త్‌కేర్ ... ప్రొఫైల్ ... ఈ-ఓటీఎం ... లిమిటెడ్ ... + జీతం. ✆ 7013544075.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బ్యూటీ పార్లర్ Opp: సంధ్య మార్కెట్, హాస్టల్స్, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

DISTANCE EDUCATION

★ Ph.D(Full / Part-time) Limited Seats in UGC Rec. Universities. All Subjects Guide Selection, Synopsis & Thesis Complete Support. Cont: 8886111679

FINANCIAL SERVICES

లేక్ ల్యాండ్ CO. అన్ని ప్రాపర్టీ LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ నుండి ఏకిలో కావలెను. మంచి కమిషన్ 8961920779

ఓపెన్ ప్లేస్, హౌసింగ్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్ & బిజినెస్ లోన్స్‌కు ప్రైవేట్ ఫైనాన్స్ అందించబడును. (ఏజెంట్లు కావలెను) Ph: 9182429955

ప్రైవేట్ స్థలం పైన, హాస్పిటల్స్, స్కూల్స్, ఇండస్ట్రియల్ స్కూల్స్, బిల్డింగ్స్ పైన ప్రైవేట్ లోన్స్ ఇవ్వబడును. ... సెల్: 94947 66797.

HEALTH & CARE

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామమూర్తి దగ్గర, తిరుపతి. ✆ 7702322499.

REAL ESTATE

నెల్లూరులో అన్ని లేఅవుట్స్ ... ప్లాట్లు ... వి.వి.నెల్లూరు, ... ✆ 97048 87789, 94409 34689

FLAT FOR SALE

3 BHK East Face 1630Sft. Apartment for Sale. Near RSR School, Nawabpet, Nellore. Contact: 94401 68760

HOUSE FOR SALE

33.3 ankanams Land & 50 ankanams construction G+1 house in postal colony behind raja Rajeshwari temple. Ready for sale. ✆ 8008102231

గుడూరుటౌన్ వావిలమిట్ట ... 80లక్షలు. సెల్ 97011 12824.

నెల్లూరు, దర్గామిట్ట ... 3BHK ... అమ్మబడును. ✆ 9035369327, 9866232338

PLOT FOR SALE

Just 13.5 Lakhs Only NUDA Approved Layout Plots for Sale very close to Nellore. Cont: 99638 33033

ముత్తుకూరు మెయిన్ రోడ్డు కమర్షియల్ ప్లాట్ 240 అంకణాలు for Sale. Contact: ✆ 99638 33033

కమర్షియల్ ప్లాట్: నెల్లూరు నవాబుపేట సెంటర్‌లో హాస్పిటల్స్‌కి, సూపర్ మార్కెట్స్‌కి అనువైన 30 & 45 అంకణముల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ✆ 9703826786

మాగుంట లేఅవుట్‌లో కమర్షియల్ ప్లాట్లు 5,10,15,20,50 అంకణములు అమ్మబడును, కొనబడును. నెల్లూరు నగరంలో ఎక్కడైనా అమ్మ, కొనదలచిన ✆ 9703826786

NTR నగర్ కిన్నెర ప్రసాద్ లేఅవుట్‌లో తూర్పుఫేస్ 25 అం॥ ప్లాటు & ముత్తుకూరు రోడ్డు, బాబానగర్‌లో 35 అం॥ ప్లాటు అమ్మబడును. ✆ 94402 77400

పొదలకూరు రోడ్డు, కేంద్ర విద్యాలయం దగ్గర 62 ఎ॥ NMC లేఅవుట్‌లో దీపావళి ఆఫర్ అం॥ 1లక్ష గలది ప్రస్తుతం రేటు 60 వేలు. రి.శ్రీ.7661963007

నెల్లూరు నగరం, విజయమహల్ గేట్ దగ్గర వెస్ట్ - ఈస్ట్ రోడ్ ఆనుకొని ఉన్న 62 అంకణములు కమర్షియల్ బిట్ అమ్మబడును. సంప్ర॥ ✆ 99594 99494

బుజబుజనెల్లూరు త్రివేణి లేఅవుట్‌లో 33 అం॥ ప్లాటు 30 అం॥ కట్టుబడిగల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. రేటు:55 లక్షలు డైరెక్ట్. ✆ 96520 93016

WANTED

నెల్లూరు నుండి కావలి, నెల్లూరు నుండి గూడూరు కేవలం హైవే ఫేసింగ్ 100 అంకణాల నుండి 3.5 ఎకరాలు వరకు కావలెను. ✆ 99638 33033

LEASE/ SALE

Guest House for Sale or Rent 30 AnK, Site 22 Ank, Construction Full Furnished very close to Nellore. ✆ 99638 66099

TO LET

బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు, ఆదిత్యనగర్, ఆదిత్య కాలేజ్ ప్రక్కన ఉన్న IMEMORY SCHOOL బిల్డింగ్ స్కూల్స్, కాలేజీ, హాస్పిటల్స్‌కు ఇతర వ్యాపార వినియోగానికు బాడుగకు/ లీజుకు ఇవ్వబడును. 9966661099, 8374975057

టెక్కేమిట్ట, ద్వారక అపార్ట్‌మెంట్ తూర్పు పక్కన ఇండిపెండెంట్ 2BHK (900 Sft) ఇల్లు గోడౌన్స్/ఆఫీస్, కమర్షియల్ పర్పస్‌కి అద్దెకు ఇవ్వబడును.9948316210

B.V.నగర్, నెల్లూరు, శ్రీ విశ్వసాయి జూనియర్ కాలేజీకి ప్రక్క వీధిలో, 3BHK ఇల్లు అద్దెకు ఇవ్వబడును. CAR Parking వసతి కలదు. ✆ 9949267725

నెల్లూరు, మూలాపేట శివాలయం సెంటర్లో 1&2 బెడ్ రూమ్ ఇళ్ళు, మాగుంట లేఅవుట్, మోర్ ఎదుట, కింగ్స్ కోర్ట్‌లో 3 బెడ్‌రూమ్ (పర్నీష్డ్) ఫ్లాట్ బాడుగకు. 9441010499

నెల్లూరు ట్రంకు రోడ్, చందన బ్రదర్స్ ప్రక్కన అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అన్ని వసతులతో బాడుగకు ఇవ్వబడును. ✆ 97047 79973

COMMERCIAL

నెల్లూరు ట్రంక్ రోడ్డులో ఉన్న ఇండియా శిల్క్ హౌస్ (Size 18X80) షాపు గోల్డ్ షాపునకు బాడుగకు ఇవ్వబడును. ✆ 77803 80268, 93986 44232

నెల్లూరు మినీ బైపాస్ అన్‌లిమిడెట్ ప్రక్కన సుమారు 1700 చ॥అ॥ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్‌లకు బాడుగకు కలదు. ✆ 8008190991, 9885663529

నెల్లూరు జేమ్స్ గార్డెన్‌లో ఆత్మకూరు బస్టాండ్ ఎదురుగా షాపింగ్ కాంప్లెక్స్‌లో మొదటి అంతస్తులో 10.6 X 30 అ॥ షాపు బాడుగకు ఇవ్వబడును. 9849285887

JOBS

Marketing Executives Needed for Paper Products Manufacturing Company. Preference to Exp. ✆ 9491188888, 9100324273

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, రిసెప్షనిస్ట్ స్త్రీలు కావలెను. Q: ఏదైనా డిగ్రీ & M-S Office, తెలుగు, ఇంగ్లీష్ తెలిసి ఉండాలి. 9182179382

రామకృష్ణ ఓల్డేజ్ హోం Hyd, VJA కొరకు కస్టమర్ కేర్, టెలికాలర్స్, సూపర్‌వైజర్స్, ... మేనేజర్ M/F కావలెను. భో + వ॥ ... జీతం: 94406 71190.

కంప్యూటర్ అనుభవం ఉండి Excel, M.S-Office తెలిసిన లేడీస్ కావలెను. Time: 10 to 6:10,000, 10 to 9:14,000. 9398644232

ప్రముఖ మెడికల్ గ్రూప్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్, అడ్మిన్, సేల్స్ స్టాఫ్, అకౌంటెంట్స్, H.R కావలెను. సంప్ర॥ 88866 60646, 91333 93938

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మగవారు/మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట, నెల్లూరు రూరల్. 9100574129, 9866546060

కావలి M.M.గరీబ్ బిర్యాని నందు పనిచేయుటకు క్యాషియర్స్ మరియు సప్లయర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ ✆ 63093 47323

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవటానికి స్త్రీ/పు ఆయా, నర్సులు, వంటావారు, RMP డాక్టర్స్ కా. జీ: 15-40K. ఫ్రీ రూం+భో॥ Hyd. ✆ 8317512135

ఇంటర్ చదివి హిందీ & తెలుగు మాట్లాడగల యువకులు పాన్ ఇండియా ట్రావెల్‌చేయగలవారు ఫీల్డ్ స్టాఫ్‌గా కావలెను. జీతం: 18,000+ఫుడ్+ ట్రావెలింగ్ అలవెన్సెస్. ✆ 91333 99250.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం VJA శ్మలోవృద్ధులు, పేషెంట్లసేవకు వంట, ఇంటిపనికి వర్కర్లు కావలెను. భో+వసతి. జీ:16-18వేలు. ఏజెంట్లకమీషన్: 5,000/- ✆ 82475 00792, 63010 53690

ఆదిత్యా సోలార్ ఎనర్జీ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రైవేట్ ఫైనాన్స్ ఏజెంట్స్ కావలెను. Ph: 9182429955.

MG BROTHER'S ఆటోమొబైల్స్ Pvt, Ltd నెల్లూరు రియల్ ఎస్టేట్ నందు డిజిటల్ మార్కెటింగ్ & ఆన్‌లైన్ క్యాంపెయిన్స్ మేనేజర్- 5Y, అసిస్టెంట్ మేనేజర్- 3Y అనుభవం కలిగినవారు కావలెను.మంచిజీతం ✆ 92999 99888

అనుభవం ఉన్న జెంట్స్ టైలర్స్ కావలెను. (జీతం: 20,000) Time: 10 AM to 9 PM, Cell: 93986 44232, 93926 95940

ప్రముఖ విద్యా సంస్థకు లేడీ కౌన్సిలర్స్ & ఫీల్డ్ అనుభవం కల్గిన PRO (M/F)లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 90300 30126

నెల్లూరు ప్రముఖ సంస్థలో పని చేయుటకు ... మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, అసిస్టెంట్, ... అకౌంటెంట్, ఆఫీస్ స్టాఫ్, డ్రైవర్స్, ... ✆ 9247577901, Time: 9AM-8PM

గమనిక: కాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారుల చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనలకు బ్లాక్- లిస్టులో ఉంచే హక్కు మరియు లేదా ఆలయాని చట్టపర మైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెల్లూరు 80080 01790 — మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనపై 5% GST వర్తించును